RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 09 ఆదివారం సంపుటి : 29 సంచిక : 58

# జిల్లా ఇస్తాం .. వెలుగొండ పూర్తి చేస్తాం...

## - మార్కాపురం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం పర్యటన విజయవంతమైంది .పార్టీ కార్య కర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కాపురం కేంద్రంగా జిల్లా

2లో



### మహిళల పిల్లల భద్రత లక్ష్యంగా

# శక్తి యాప్

## - డీజీపీ తో కలిసి యాప్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు



(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా శక్తి టీమ్స్ ను ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ శక్తి టీమ్స్ బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి

2లో

# మహిళా సంక్షేమం, సాధికారత, భద్రత కోసం వివిధ సంస్థలతో ఎంవోయులు కుదుర్చుకున్న సీఎం చంద్రబాబు



(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

మహిళా సాధికారత,సంక్షేమం లక్ష్యంగా పలు సంస్థలతో, రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయు లు కుదుర్చుకోవడంతో పాటు పలు పథకాలు, కార్యక్రమాలను ప్రారంభించింది. శని వారం మార్కాపురం లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు నాయుడు, సంస్థలతో ఒప్పందం చేసుకున్నారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి..

1.సెర్ప్, మెప్మా, ఎంఎస్ఎంఈ విభాగంలో అవకాశాలు, స్వయంఉపాధి, ఆర్థిక వెసులుబాటు కల్పించి లక్ష మంది మహిళా ఎంట్రప్రెన్యూర్‌లను తీర్చిద్దే తీర్చిదిద్దేందుకు నడుం బిగించింది. దీనికి సంబంధించి బ్రోచర్‌ను విడుదల చేసింది మెప్మాలో 30 వేల మంది, 10 వేల మంది మహిళలను రాపిడో, 4 వేల మంది స్వయం ఉపాధి పథకాల్లో, 4 వేల మందిని కేంద్ర ప్రాయోజిత పథకాల్లో, 4 వేల మందిని పర్యాటక అనుంబంధ రంగాల్లో, 4 వేల మంది తృప్తి హోటల్స్ స్థాపన, 2 వేల మంది స్మార్ట్ స్ట్రీట్స్ వెండింగ్ జోన్‌లో,మరో 2 వేల మందికి టిడ్కో జీవనాధారం కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. వ్యవసాయాధిరిత, మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్స్, సర్వీస్ సెక్టార్, వ్యాపారాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం తీకపప్రణాళిక సిద్ధం చేసింది. ఎంఎస్ఎంఈ రంగంలో 10 వేల మందికి జీవనోపాధి కల్పించేందుకు 2025-26 సంవత్సరానికి యాక్షన్ ప్లాన్‌ను విడుదల చేసింది.

2.మహిళలు,పిల్లల భద్రతే లక్ష్యంగా శక్తి టీమ్స్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ శక్తి టీమ్స్ బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి రక్షణ కవచంగా నిలిచేలా పని చేస్తారు.

3.చేనేత రథాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటి ద్వారా చేనేత చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు నిర్ణయం తీసుకుంది. ప్రతి జిల్లాకు ఒక్కో వ్యానును రూ.60లక్షలు ఖరీదుదో అందిస్తుంది. దాని ద్వారా చేనేత ఉత్పత్తుల విక్రయం మరింత సులభం అవుతుంది. ఈ సందర్భంగా ఒక్కో చేనేత మహిళకు 36 చీరలు నేసే నూలును ఉచితంగా పంపిణీ చేశారు.

4.1.50 లక్షల మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ, మిషన్లు పంపిణీ చేయనున్నారు.

5."మహిళలకు మహిళల కోసం మహిళల చేత" కార్యక్రమంలో భాగంగా ఎన్డీసీ వేదికగా వావ్ జీని యాప్‌ని ఉపయోగించుకుని లక్షకు పైగా డ్వాక్రా ఉత్పత్తులు రికార్డు స్థాయిలో రూ.5.13 కోట్లకు రికార్డు స్థాయిలో విక్రయించారు. ఇందుకు సాధించిన గిన్నిస్ రికార్డుని ముఖ్యమంత్రికి అందజేశారు.

6.7,471 మంది పట్టణ పేద మహిళలకు 645.52 కోట్ల బ్యాంకు రుణాలను పంపిణీ చేశారు. ఒక్కో మహిళకు సుమారు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల దాకా రుణం అందుతుంది.

2లో

## జిల్లా ఇస్తాం .. వెలుగొండ పూర్తి చేస్తాం...

మొదటి పేజీ తరువాయి

ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని, త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అలాగే వెలుగొండ ప్రాజెక్టుకు పునాది రాయి వేసింది నేనే అని, దాన్ని పూర్తి చేసేది కూడా తానే అని ప్రకటించారు.దీనికి ముందు ఆయన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని సమాజంలో మంచి గుర్తింపు పొందాలని రాజకీయంగా చైతన్యం సాధించాలని పిలుపునిచ్చారు. మా ప్రభుత్వం మహిళా సాధికారతకోసం నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇంటి వద్దనే కూర్చొని విద్యను ఆన్లైన్ ద్వారా అభ్యసించవచ్చని, ఇంటి వద్దనే కూర్చుని ఆన్లైన్ ద్వారా వ్యాపారాలు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని ఆయన మహిళలకు సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని,మహిళలు ఇంటి వద్ద కూర్చొని సంపాదించే వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుడుతున్నామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారుపలువురు మహిళలతో మాట్లాడి వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు తమ ప్రభుత్వం విధానాలను వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తో పాటు పలువురు మంత్రులు, జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## మహిళల పిల్లల భద్రత లక్ష్యంగా శక్తి యాప్

మొదటి పేజీ తరువాయి

రక్షణ కవచంగా నిలిచేలా పని చేస్తాయని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల భద్రత కై ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ వారు రూపొందించిన "శక్తి" యాప్ ను ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. పలు అధునాతన భద్రతా ఫీచర్లను ఈ "శక్తి" యాప్ కు జోడించడం జరిగింది మహిళలకు ఆపద కాలంలో అత్యవసరం సహాయం అందించే "శక్తి" యాప్ ఒన్ టచ్ ఎస్ఓఎస్ బటన్- వెంటనే పోలీసులను అలర్ట్ చేసి సహాయం అందిస్తుంది. యాప్ ఓపెన్ చేయకుండానే ఎస్ఓఎస్ అలర్ట్ పంపించవచ్చు. లైవ్ ట్రాకింగ్ అండ్ ఎవిడెన్స్ షేరింగ్ కాలర్ లోకేషన్, 10 సెకన్ల ఆడియో, వీడియో కంట్రోల్ రూమ్ కి పంపబడుతుంది. తద్వారా పోలీసు అధికారుల తక్షణ స్పందన ఉంటుంది.కీ ఫ్యూచర్స్ : ఫిర్యాదు నమోదు, తప్పిపోయిన పిల్లల గురించి రిపోర్టు చేయడం, అక్రమ కార్యకలాపాలపై రిపోర్టు చేయడం, నైట్ షెల్టర్స్, భద్రతతో కూడిన ప్రయాణం, పోలీసుఅధికారుల వివరాలు మరియు మొబైల్ నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్, అత్యవసర కాంటాక్ట్... లాంటి ఎన్నో అధునాతన ఫీచర్స్ ను ఈ "శక్తి" యాప్ లో పొందుపరచడం జరిగింది.ఈ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్తా, గుంటూరు రేంజ్ ఐ.జి శ్రీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, ఏపి బెటాలియం ఐ.జి బి. రాజ కుమారి, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## మహిళా సంక్షేమం, సాధికారత, భద్రత కోసం వివిధ సంస్థలతో ఎంవోయులు కుదుర్చుకున్న సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

7.1.43 లక్షల మంది గ్రామీణ మహిళలకు బ్యాంక్ లింకేజ్ ద్వారా ఉత్పాదక రుణాల పథకం కింద రూ.1,826.43 కోట్లు, స్త్రీ నిధి సంస్థ కింద రూ.1,000 కోట్లు మంజూరుకు సంబంధించి లబ్ధిదారులకు చెక్కులను అందించారు.

8.డ్వాక్రా సంఘాల ఉత్పత్తుల విక్రయాలకు ఫ్లిప్‌కార్ట్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తులపై డ్వాక్రామహిళలకు వ్యాపార శిక్షణ అందించడంపై క్యాటలిస్టు మేనేజ్‌మెంట్ సర్వీసెస్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంటుంది.

9.ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా వ్యవసాయాధారిత ఉత్పత్తులకు వ్యాల్యూ చైన్ అందించనుంది. అదే విధంగా డ్వాక్రా సంఘాలకు సంబంధించిన సేంద్రీయ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు సెంటర్ ఫర్ కలెక్టివ్ డవలప్‌మెంట్‌తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది.

10.చిన్న తరహా హోటల్ వ్యాపారంలో డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించడానికి గాటోస్ కేఫ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పనకు ఉపయోగం కలగుంది.

11.సర్వీస్ ప్రొవైడర్ల జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి హోమ్ ట్రయాంగిల్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీనిద్వారా రాష్ట్రవ్యాప్తంగా 18,515 సర్వీస్ ప్రొవైడర్లకు ప్రయోజనం చేకూరుతుంది. నెలకు రూ. 15,000 నుంచి రూ.35,000 నికర ఆదాయం రానుంది. సర్వీస్ ప్రొవైడర్లలో ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, కార్పెంటర్లు, బ్యూటీషియన్లు, గృహోపకరణ మరమ్మతులు వంటి వాటిల్లో శిక్షణ కల్పిస్తారు.

12.రాపిడోతో కుదుర్చుకున్న ఒప్పందంతో ఆన్‌బోర్డింగ్ ఛార్జీలు, నెలవారీ చార్జీలను మూడు నెలల పాటు మాఫీ చేస్తుంది. దీని ద్వారా ర్యాపిడోలో ఉన్న మహిళలకు సుమారు రూ.30 వేల వరకు లబ్ధిపొందుతారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 1,000 ఎలక్ట్రిక్ వాహనాను మహిళా రైడర్లకు అందించారు. ఇందులో 760 ఈ-బైక్‌లు, 240 ఈ-ఆటోలు ఉన్నాయి.

13.నేచర్ అరకు కాఫీతో ఒప్పందం చేసుకున్నారు. గ్లోబల్ మార్కెట్‌లో అరకు కాఫీ ఉత్పత్తులు పెంచేందుకు, గ్రామీణ ప్రాంతాలకు అరకు కాఫీ విస్తరించేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తారు. తొలి విడతలో 100 అరకు కాఫీ అవుట్‌లెట్లు ఏర్పాటు చేస్తారు. తద్వారా ద్వారా మహిళలకు ఉపాధి లభిస్తుంది.

14.రాష్ట్రంలోని 55,607 మంది అంగన్వాడీ వర్కర్లకు,48,909 మంది హెల్పర్లకు మేలు చేకూర్చేలా మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి గ్రాట్యూటీ అమలును ప్రకటించారు. దీని ద్వారా ఒక్కో అండన్వాడీ వర్కర్ రూ.1.79 లక్షల నుంచి రూ.2.32 లక్షల వరకు, హెల్పర్లకు రూ.1.09 లక్షల నుంచి రూ.1.41 లక్షల వరకు లబ్ధికలుగుతుంది. దీని అమలుకు ప్రభుత్వంపై ఏటా రూ.17.73 కోట్ల భారం పడుతుంది.

15.ఆశా వర్కర్లు ఎప్పటి నుంచో కోరుతున్న గ్రాట్యూటీని సీఎం ఈ సందర్భంగా అమలు చేశారు. 2024 జూన్ నుంచి ఇప్పటి వరకు రిటైర్డ్ అయిన, మరణించిన ఆశా వర్కర్లకుగ్రాట్యూటీ అమలవుతుంది.గతేడాది జూన్ నుంచి అమలు చేసే గ్రాట్యూటీకి గాను రూ.1.90 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది.

16.పిఎం - విశ్వకర్మ పథకం ద్వారా 1000 మంది మహిళలకు ప్రభుత్వం రూ.1 లక్ష వరకు రుణం మంజూరు చేసింది.

## శ్రీ అల్లూరి పోలేరమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన సీఎం చంద్రబాబు



అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 08): అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం గ్రామ దేవత, శక్తి స్వరూపిని అయిన శ్రీమత్ అల్లూరి పోలేరమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు శక్తివంతులుగా తయారై దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అమ్మవారికి ప్రత్యేకంగా ప్రార్థన చేశారు. ఆలయ అర్చకులు వరుణ్ తేజ్ శర్మ, ముఖ్యమంత్రి కి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ్ నారాయణ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యురాలిని సన్మానించి న బీజేపీ నాయకులు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(మార్చి 08):

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎర్రగొండపాలెం భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని రవీంద్ర నర్సింగ్ హోమ్ లో మహిళా డాక్టర్ గా సేవలందిస్తున్న డాక్టర్ సంగీత ను శాలువ తో ఘనంగా సత్కరించి, మహిళా సిబ్బందికి స్వీట్ అందించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఈ పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ వైద్య సేవలు చేస్తూ ఇక్కడ ఉన్నటువంటి అనేకమంది మహిళలకు మెరుగైన వైద్యం అందించి వారి జీవితాలలో వెలుగును నింపిన వారిలోడాక్టర్ సంగీత ఒకరిని కొనియాడారు. మహిళా మణులు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా, నారీ శక్తికి సరైన నిర్వచనం చెప్పేలా ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనసాగుతుందని, ఆడబిడ్డలకు సంక్షేమ పాలన దక్కుతుందని, సంక్షేమ ఫలాలతో, సమర్థ విధానాలతో మహిళా సాధికారతకు నరేంద్ర మోడీ ప్రభుత్వం బాటలు వేస్తు మహిళా దినోత్సవానికి సరైన నిర్వచనం చెబుతుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తుల మెంబర్ జమ్మోజు నాగేశ్వరరావు చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు పెరుమాల అశోక్ కుమార్, ఎర్రగొండపాలెం పట్టణ బిజెపి నాయకులు పోసాని శ్రీరాములు పాల్గొన్నారు.

# పరీక్షల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలి



**వార్షికోత్సవ వేడుకలలో డిఇఓ కిరణ్ కుమార్**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మార్చి 08): మండలంలోని జడ్ పి హెచ్ యస్ వీరభద్రాపురం పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు హెచ్ యం మంత్రు నాయక్ అధ్యక్షతన ఉత్సాహవంతంగా నిర్వహించటం జరిగింది.డిఇఓ ఎ. కిరణ్ కుమార్ ముఖ్య అతిధి గా హాజరై ఈ వున్న కొద్ది సమయం ఉపాధ్యాయులు చెప్పే సూచనలు పాటించాలని ఒక క్రమబద్ధమైన టైంటేబుల్ ఏర్పాటు చేసుకుని చదివితే మంచి ఫలితాలు సాధించ వచ్చన్నారు. విద్యార్థుల యొక్క కృషి అంతా ఫలితాలలో వ్యక్తమవుతుందని మంచి ఫలితాలతో పాఠశాలకు , తల్లిదండ్రులకు , మండలానికి జిల్లా కు మంచి పేరు తీసుకుని రావాలి అని పిలుపునిచ్చారు. యం ఇ ఓ ఆంజనేయులు మాట్లాడుతూ సంవత్సరమంతా ఎంత చదివామన్నది కాదు ఎంత మంచి ఫలితాలు వచ్చాయన్నది ముఖ్యమని, చదవటం అందరూ చదువుతారు కానీ పరీక్షలు కొందరే బాగా రాయ కలుగుతారని అదే ఫలితాలు వస్తాయన్నారు.మీకు మీరుగా ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని , టీవీ లు , సెల్ ఫోన్లు , సినిమా లతో సమయాన్ని వృధా చేసుకోరాదని మంచి ఫలితాలతో బంగారు భవితకు బాటలు వేసుకోవాలన్నారు.మరో ముఖ్య అతిధి డిప్యూటీ డిఇఒ శామ్యూల్ జాన్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యా సాంస్కృతిక కార్యక్రమాలలో ఎంత ఉత్సాహంగా వున్నారో పరీక్షలు కూడా బాగా చదివి అంతే ఉత్సాహంగా రాయాలన్నారు.ఇప్పుడున్న కొద్ది సమయమైనా ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తే చక్కటి ఫలితాలు సాధించవచ్చన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంత్రూ నాయక్ మాట్లాడుతూ మా పాఠశాలకు వచ్చి మా చిన్నారులను ఆశీర్వదించిన డిఇఓ కిరణ్ కుమార్ కు,డివైఇఓ శామ్యూల్ జాన్ కి , యంఇఓలు ఆంజనేయులుమస్తాన్ నాయక్ , మల్లూ నాయక్, రాజశేఖర్ రెడ్డి కి ,ప్రధానోపాధ్యాయులు హేమ్లా నాయక్, బాలూ నాయక్ , ఎపిజీబి మేనేజర్ రంజం నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంత్రు నాయక్ మాట్లాడుతూ సంవత్సరమంతా ఎన్నో అల్లర్లు , తమాషాగా సాగినప్పటికి పరీక్షలు రాయాల్సిందేనని , ఆ ఫలితాలే మీ భవిష్యత్తుకు బాటలు వేస్తాయని, మంచి ఫలితాల కోసం ఈ వున్న కొద్దికాలం ఉపయోగించు కోవాలనీ ,ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని తెలిపారు. వివిధ మండల విద్యాధికారులు , పాఠశాల సిబ్బంది హాజరై విద్యార్థులు మంచి ఫలితాలతో మంచి భవిష్యత్తు కు బాటలు ఏర్పాటు చేసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు , వేషధారణలు , నాటికలు చాలా సందేశాత్మకంగా , ఉత్సహవంతంగా ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులలో ప్రత్యేకతలు గుర్తించి వారికి తగు తర్ఫీదు నిచ్చి సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించిన ఉపాధ్యాయులు నాగేశ్వరరావు నాయక్, శ్రీదేవి, లక్ష్మీ దేవి, సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణ మూర్తి నాయక్, దేవ ప్రసాద్, పోతురాజు అభినందనీయులు.ఈ కార్యక్రమాలలో పాఠశాలల సిబ్బంది , ఉపాధ్యాయులు విద్యార్థులపై చూపిన శ్రద్ధ , ప్రేమానురాగాలు , సహకారం మరిచిపోలేనిదని ప్రధానోపాధ్యాయులు సిబ్బందిపై ప్రశంసల జల్లు కురిపించారు.

# మహిళలు మహారాణులే - వైసీపీ మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మార్చి8): మహిళలు ఎన్నటికీ మహారాణులే అని వైయస్ఆర్సీపీ మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో వైఎస్ఆర్సీపీకి చెందిన సర్పంచులు ఎంపీటీసీలు నాయకురాళ్లతో కలిసి ఆయన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ గుర్తింపు పొందాలన్నారు. అందుకే జగనన్న ప్రభుత్వంలో మహిళలకు తగిన గుర్తింపును తెచ్చారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రస్తుత సమాజంలో పురుషులతో పాటు మహిళలు కూడా సమానమే అని ప్రతి ఒక్కరు వారికి తగిన రీతిలో వారికి సంబంధించిన రంగంలో గుర్తింపు పొందాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మహిళలను పూలమాలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. శాసనసభ్యులు పంపిణీ చేసిన చీరలను ఆయన అందజేశారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్ నాయకులు కొప్పర్తి చిన్న ఓబుల్ రెడ్డి,ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి లతోపాటు సర్పంచులు రామవత్ అరుణబాయి, వాడాల పద్మజ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## గౌతమి విద్యా సంస్థల నందు మహిళా దినోత్సవ వేడుకలు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(మార్చి 08): గౌతమీ విద్యా సంస్థల నందు ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధి గుంటక త్రిపురా రెడ్డి, సవలం రవి బాబు మాట్లాడుతూ మహిళల యొక్క గొప్పతనాన్ని వివరించారు. శ్రీ గౌతమీ విద్యాసంస్థలలో పనిచేసే మహిళా టీచర్లకు అభినందనలు తెలియజేస్తూ వారిని సత్కరించి బహుమతులను అందజేశారు. ప్రపంచంలో గొప్ప మహిళలను గుర్తు చేసుకొని వారి గొప్పతనాన్ని చాటి చెప్పారు. అలాగే ప్రతి రంగంలో కూడా మహిళలు రాణించాలని వివరించారు. ప్రధానంగా భారత దేశానికి ప్రథమ పౌరురాలు ద్రౌపది. ముర్ము గురించి, అలాగే భారతదేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ గురించి, అలాగే అన్ని రంగాలలో ఉన్న గొప్ప మహిళల గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గౌతమీ విద్యాసంస్థల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టుచీర కొన్న సీఎం చంద్రబాబు



అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 08): మార్కాపురం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సీఎం చంద్రబాబు సందర్శించారు. ఇందులో భాగంగా మహిళలు ఏర్పాటు చేసిన హ్యాండ్లూమ్ స్టాల్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా అందులోని ఒక చీర సీఎం సతీమణి నారా భువనేశ్వరికి బాగుంటుందని, స్టాల్ నిర్వాహకులు చెప్పగా, సీఎం ఆ చీరను రూ.25 వేలు పెట్టి కొన్నారు.

## ఎన్ని కాన్పులకైనా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రసూతి సెలవులు

- గతంలో రెండు కాన్పుల వరకు ప్రసూతి సెలవులు
- మార్కాపురం అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన



అగ్ని న్యూస్,మార్కాపురం(మార్చి 08): జనాభా సమతుల్యత గురించి ముఖ్యమంత్రి కొంత కాలంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రానున్న రోజుల్లో దేశం వృద్ధాప్య సమస్యను ఎదుర్కోకుండా ఉండాలంటే యువశక్తితో భారత్ ముందుకు వెళ్లాలంటే కుటుంబ నియంత్రణకు దూరంగా ఉండాలని సిఎం చెపుతున్నారు. ఎక్కువ మంది పిల్లలను కనండి అని ఆయన అనేక సందర్భాల్లో ప్రజలకు పిలుపునిచ్చారు. పిల్లల్ని కనక పోవడం వల్ల, మితిమీరిన జనాభా నియంత్రణ వల్ల పాశ్చాత్య దేశాల్లో ఎదురవుతున్న సమస్యలను ఆయన పదే పదే గుర్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి అనర్హులు అనే నిబంధనను తొలగించారు. ఈ మేరకు చట్టంలో మార్పులు చేశారు పిల్లల్ని కనిపెంచే విధానాలను ప్రోత్సహించాలని శనివారం మరో కీలక నిర్ణయం ప్రకటించారు. సాధారణంగా ప్రతి మహిళా ప్రభుత్వ ఉద్యోగినికి రెండు కాన్పులకు ప్రభుత్వం ప్రసూతి సెలవులు ఇస్తుంది. ఆరు నెలల చొప్పు నజీతంతో కూడిన ఈ సెలవులు వారికి ఉంటాయి.అయితే ఎక్కువ మంది పిల్లల్ని కనండి అని చెపుతున్న ముఖ్యమంత్రి....దాన్ని ప్రోత్సహించేందుకు ఇకపై ఎంత మంది పిల్లల్ని కన్నా..అన్ని కాన్పులకూ ప్రసూతి సెలవులు ఇస్తామని ప్రకటించారు. ఇది అమల్లోకి వస్తే.... ఎన్ని కాన్పులు జరిగినా అన్నింటికీ ఆ ఉద్యోగినికి ప్రసూతి సెలవులు లభిస్తాయి. ఉమెన్స్ డే రోజు సిఎం వారికి ఉపయోగకరమైన నిర్ణయాన్ని వారి కోరిక మేరకు ప్రకటించారు.

## నేడు ఆర్యవైశ్య సంఘ కమిటీ ప్రమాణ స్వీకారం

అగ్ని న్యూస్, కంభం రూరల్ (మార్చి 08): కంభం మండల ఆర్యవైశ్య సంఘం కమిటీ ప్రమాణ స్వీకారం నేడు అమ్మవారి ఆలయం లో నిర్వహించనున్నారు. కమిటీ ప్రమాణ స్వీకారం కు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి హాజరవుతారు అని ప్రతినిధులు తెలిపారు.కమిటీ అధ్యక్షులు గా అయితా కృష్ణ, ప్రధాన కార్యదర్శి గా సోమిశెట్టి రాజా, కోశాధికారి గా కటకం ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షులు గా పోలిశెట్టి వెంకట రమణ, కనమర్లపూడి బాల సుబ్రహ్మణ్యం,కలువ మురళీ శెట్టి,పాలువాది శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు గా తిరివీధి మణికంఠ, మేడం కృష్ణారావు,ఇనుగూరి రాజ,రాచమడుగు శంకర్,ఉప కోశాధికారులు గా ఆలంపల్లి శ్రీధర్, కొప్పరపు లక్ష్మీ నారాయణ, వక్కలగడ్డ అంజనీ ప్రసాద్,పొదర్తి రత్నమయ్య లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.








ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంటలెక్చువల్ సెక్రటరీగా మేడా బద్రీనాథ్



అగ్ని న్యూస్,మార్కాపురం(మార్చి 08) : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంటలెక్చువల్ విభాగం సెక్రటరీగా మేడావెంకట బద్రీనాథ్ నియమితుల య్యారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి శని వారం సాయంత్రం అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈయన గత వైసిపి ప్రభుత్వం హయాంలో ఎం ఎస్ ఎం ఈ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా బాధ్యత లను సమర్ధవంతంగా నిర్వర్తించారు. అలాగే ఆర్యవైశ్య అసోసియేషన్ రాష్ట్ర కమిటీ లో కీలకంగా వ్యవహరిస్తు న్నారు. బద్రినాథ్ వైసిపి పార్లమెంటు సభ్యులు వైవీ సుబ్బారెడ్డి కి అత్యంత సన్నిహితులనే విషయం అందరికీ తెలిసిందే. ఈయన తల్లితండ్రులైన స్వర్గీయ మేడా సుబ్బారావు,లక్ష్మీదేవి (మాజీ కౌన్సిలర్) కుటుంబం మొదట నుండి రాజకీయంగా మాజీ ఎమ్మెల్యేలు కేపి కొండారెడ్డి, అన్నా రాంబాబు కుటుంబ సభ్యులకు ముఖ్య అనుచర వర్గం ఉంటూ వస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంటలెచ్చువల్ రాష్ట్ర విభాగం సెక్రటరీగా బద్రీనాథ్ ను నియమించడం పట్ల పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బద్రీనాథ్ మాట్లాడు తూ పార్టీలో అత్యంత కీలకమైనఇంటలెచ్చువల్ విభాగానికి రాష్ట్ర కార్యదర్శిగా నాపై ఎంతో నమ్మకంతో నియమించిన పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పార్లమెంట్ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు కేపీ నాగార్జున రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.












**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :** అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
**కేవలం 499/- మాత్రమే** only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)